www.methukuseema news
Methuku Seema

# మెతుకు సీమ

నిత్యం - ప్రజల పక్షం
తెలుగు డిజిటల్ దిన పత్రిక

హైదరాబాద్ | సంపుటి :01 | సంచిక :10 | శుక్రవారం | 11 అక్టోబర్ 2024

Published from : Hyderabad,Sanagareddy
పేజీలు :04 వేల : 5.00






# హత్నూర మండల వ్యాప్తంగా ఘనంగా సద్దుల బతుకమ్మ సంబరాలు






హత్నూర,అక్టోబర్ 11 ( మెతుకు సీమ న్యూస్) : సంగారెడ్డి జిల్లా హత్నూర మండల మండల వ్యాప్తంగా దౌల్తాబాద్ కాసాల హత్నూర దేవులపల్లి తదితర గ్రామాలలో ఘనంగా సద్దుల బతుకమ్మ సంబరాలు నిర్వహించారు. తెలంగాణ సాంస్కృతిక సాంప్రదాయాలకు నిలియంగా బతుకమ్మ పండుగను ఆడపడుచులందరూ నూతన వస్త్రాలు ధరించి తీరొక్క పువ్వులు పేర్చిన బతుకమ్మను ఒక చోట పెట్టి ఆటపాటలతో ఘనంగా సద్దుల బతుకమ్మ నిర్వహించారు.హత్నూర తహశీల్దార్ కార్యాలయం ఎదుట అధికారి ఫర్విన్ షేక్ ఆధ్వర్యంలో కార్యాలయ సిబ్బంది అంగనవాడి టీచర్స్ ఘనంగా నిర్వహించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ తెలంగాణ వ్యాప్తంగా పూలను ప్రకృతిని ప్రేమించే ఏకైక పండుగ సద్దుల బతుకమ్మని కొనియారు.ఈ కార్యక్రమంలో అధికారులు కిష్టారెడ్డి,శ్రీశైలం, బక్క రవి, పాతూరు మల్లేశం,మల్లారెడ్డి, రాజ మల్లయ్య, ఆంజనేయులు, సురేష్ రావుజ్ పార్వతివ రెడ్డి, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

---

# దుర్గా భవాని యూత్ ఆధ్వర్యంలో అన్నదానం



రామచంద్రాపురం,అక్టోబర్ 11 ( మెతుకు సీమ న్యూస్) : రామచంద్రాపురం పట్టణంలోని మల్లికార్జున్ నగర్ కాలనీ దుర్గా భవాని యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 18వ నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఉత్సవాల్లో భాగంగా గురువారం అమ్మవారు దుర్గాదేవి అవతారంలో భక్తులకు దర్శనం ఇచ్చారు. ఈ సందర్భంగా అమ్మవారి మండపం వద్ద మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. మహిళలు, చిన్నారులు, కాలనీ వాసులందరూ పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా భారతి నగర్ రామచంద్రాపురం కార్పొరేటర్లు సింధు ఆదర్శ్ రెడ్డి, పుష్ప నగేష్, మాజీ కార్పొరేటర్ అంజయ్య యాదవ్, బిజెపి జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి, ఈఓపిఆర్డి రాజ్ కుమార్ కాలనీ, అధ్యక్షులు రఘురాంరెడ్డి, విట్టల్, బాల్ రెడ్డి, కాలనీవాసులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

---

# రాయిపల్లి లో ఘనంగా సద్దుల బతుకమ్మ సంబరాలు




రాయికోడ్,అక్టోబర్ 11 ( మెతుకు సీమ న్యూస్) : సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండల పరిధిలోని రాయిపల్లి గ్రామంలో గురువారం నాడు సద్దుల బతుకమ్మ పండుగ అంగరంగ వైభవంగా జరిగింది. తీరొక్క పూలతో గౌరమ్మను అలంకరించుకొని పూజలు చేసి గల్లీ గల్లీ నుండి డప్పు చప్పుళ్లతో డీజే చప్పుళ్లతో గ్రామ చావిడి వద్దకు చేరుకొని కోలాటాలు,బతుకమ్మ పాటలు పాడుతూ పండగను ఘనంగా జరుపుకున్నారు.పూలతో దేవుళ్లను పూజలు చేస్తాం కానీ పూలకు పూజలు చేసే గొప్ప సంస్కృతి మన తెలంగాణ ఆచారం ఇంత గొప్ప ఆచారాన్ని మహిళలు గొప్పగా జరుపుకుంటారు గ్రామ మహిళలు కోలాటలు ఆడుతూ సద్దుల బతుకమ్మను కొనియాడారు.ఈకార్యక్రమంలో యువజన కుల సంఘాల నాయకులు, గ్రామ పెద్దలు, యువకులు మహిళలు, చిన్నారులు పాల్గొన్నారు,తదితరులు పాల్గొన్నారు.

---

# పుల్కల్ మండలం లో ఘనంగా బతుకమ్మ సంబరాలు



పుల్కల్,అక్టోబర్ 11 ( మెతుకు సీమ న్యూస్) : ఆందోల్ నియోజకవర్గంలో ని పుల్కల్ తొమ్మిది రోజులపాటు నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా బతుకమ్మ సంబరాల ను గురువారం నాడు ఆయా గ్రామాల్లో తీరోక్క పూల తోటి మహిళలు భక్తి శ్రద్ధాలతో బతుకమ్మలను ముస్తాబు చేసి గ్రామాల నడిబొడ్డున అట్టి బతుకమ్మలను భాజా భజంత్రీలతో మహిళలు నూతన వస్త్రాలు ధరించి బతుకమ్మలను హనుమాన్ దేవాలయం దగ్గర పెట్టి పలు రకాల ఆటపాటలతో ఆటలు ఆడమే కాకుండా ఈ బతుకమ్మ పండుగను ఎందుకు జరుపుకుంటారో వారి పాటల ద్వారా ప్రజలకు అర్థమయ్యే రీతిలో ఆటలు ఆడమే కాకుండా కోలాటాలు వేస్తూ మహిళలు చిందులు వేశారు అట్టి బతుకమ్మలను చూసేందుకు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొనడంతో సింగూర్ లో కాకుండా వివిధ గ్రామాల్లో పండుగ వాతావరణం నెలకొంది సాయంత్రం 6 గంటల వరకు బతుకమ్మ విశిష్ట గురించి మహిళలు భారీ సంఖ్యలో హాజరై బతుకమ్మ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు అనంతరం ఊరి పొలిమేరలో ఉన్న చెరువులలో అట్టి బతుకమ్మలను నిమజ్జనం చేశారు. సింగూర్ గ్రామ మాజీ సర్పంచ్ ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. బతుకమ్మల నిమజ్జనం కోసం సింగూర్ గ్రామంలో ని ప్రాజెక్టు లో బతుకమ్మ కు గంగమ్మ ఒడికి చేర్చారు. మండలం లోని వివిధ గ్రామాల లోని చెరువులను గ్రామ కార్యదర్శులు మహిళలకు ఇలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని రకాల ఏర్పాట్లను చేయడమే కాకుండా అట్టి చెరువుల వద్ద విద్యుత్ దీపాలను సైతం ఏర్పాటు చేశారు దీంతో మహిళలు భక్తిశ్రద్ధలతో తమ బతుకమ్మలను నిమజ్జనం చేశారు చెరువుల వద్ద అన్ని రకాల ఏర్పాట్లు చేసినందుకు గ్రామ కార్యదర్శులకు ఆయా గ్రామాల మహిళలు వారికి ప్రత్యేక అభినందనలు తెలిపారు ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల మహిళలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# టాటా కి చిత్ర పత్ర నివాళి




నారాయణఖేడ్,అక్టోబర్ 11 ( మెతుకు సీమ న్యూస్) : భారత పారిశ్రామిక దిగ్గజం, ప్రపంచ వ్యాప్తంగా టాటా గ్రూప్ వ్యపరసంరాజ్యాన్ని విస్తరించి భారతీయ ఆర్థిక వ్యవస్థ పటిష్టతకు తోడ్పడిన వ్యక్తి, స్వచ్ఛంధ సేవా కార్యక్రమాలతో తనకు తానే సాటిగా అందరికీ ఆదర్శ ప్రాయంగా నిలచిన సేవామూర్తి, పద్మవిభూషణ్ శ్రీ రతన్ టాటా గారి మరణ వార్త భారత పారిశ్రామిక రంగానికి మాత్రమే కాకుండా దేశానికి తీరని లోటు .ఆయన అందించిన సేవలను గుర్తు చేసుకుంటూ రావి ఆకుపై వారి చిత్రంతో చిత్ర పత్ర నివాళి.గుండు శివ కుమార్ లీఫ్ ఆర్టిస్ట్ నారాయణఖేడ్.

---

# గ్రామపంచాయతీ నుండి మున్సిపల్ ఏర్పడే వరకు పనిచేసిన కార్మికుడికి ప్రభుత్వం ఆదుకోవాలి

## - ఏఐటియుసి జిల్లా నాయకులు చిరంజీవి



నారాయణఖేడ్,అక్టోబర్ 11 ( మెతుకు సీమ న్యూస్) : నారాయణఖేడ్ మున్సిపల్ పనిచేసిన కార్మికుడికి ఆదుకోవాలని వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం అవకాశం కల్పించాలని ఏఐటీయూసీ డిమాండ్ ఈ సందర్భంగా మాట్లాడుతూ నారాయణఖేడ్ గ్రామపంచాయతీ ఏర్పడి నుండి మున్సిపల్ ఏర్పడే వరకు అనేక పనులు చేపట్టిన సాయిల్ కుటుంబాన్ని ఆదుకోవాలని ఏఐటీయూసీ నాయకులు చిరంజీవి ఒక ప్రకటన తెలిపారు ఈ సందర్భంగా వారు నిన్న రాత్రి మరణించడంతో వారి కుటుంబాన్ని పరామర్శించడం జరిగింది వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగ అవకాశాలు కల్పించాలని వారికి ఇప్పటివరకు ఈఎస్ఐపీఎఫ్ సౌకర్యాలు ప్రభుత్వం కల్పించారు సందర్భంగా కొన్ని రోజుల క్రితం ఏజీ ఎక్కువైందని సందర్భంగా వారిని తొలగించడం జరిగింది అయినా ఇప్పటికైనా అధికారులు కళ్ళు తెరిచి వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగ అవకాశాలు కల్పించాలన్నారు ఈ కార్యక్రమంలో నాయకుల అశోక్ మున్సిపల్ కార్మికులు రవి నాగన్న సాయిలు కుమార్ అంజయ్య నారాయణ అంబయ్య పెద్దలు పాల్గొన్నారు.

---

# అంగరంగ వైభవంగా సద్దుల బతుకమ్మ పండుగ ఉత్సవాలు




గుమ్మడిదల,అక్టోబర్ 11 ( మెతుకు సీమ న్యూస్) : గుమ్మడిదల మండలంలోని 13 గ్రామ పంచాయతీలలో సద్దుల బతుకమ్మ ఉత్సవాలను అంగరంగ వైభవంగా గురువారం మహిళలు ఆనందోత్సవాలలో జరుపుకున్నారు డీజే బతుకమ్మ పాటలు పలు గ్రామాలలో తగ్గించి మహిళలే బతుకమ్మ పాటలు పాడుతూ ఉత్సవాలను ఘనంగా నిర్వహించుకున్నారు బతుకమ్మ అంటే సామాన్య ప్రజలకు మహిళలకు అర్థమయ్యే రీతిలో బంగారి బతుకమ్మ పోయిరావమ్మ సామాన్యుల బ్రతుకుల్లో వెలుగునివ్వమ్మా అంటూ పాటలు పాడుతూ ఆనందోత్సవాలతో కోలాటలు తదితర పాటలు పాడుతూ సద్దుల బతుకమ్మను సాగనంపారు కార్యక్రమంలో ఆయా పార్టీల మాజీ ప్రజా ప్రతినిధులు మహిళలు చిన్నారులు చిందులు వేస్తూ సంతోషాన్ని వ్యక్తం చేశారు.

---

# తెలంగాణ సంస్కృతి ప్రతిరూపమే ఈ పువ్వులను దేవతగా కొలిచే ఈ బతుకమ్మ పండుగ



జగదేవపూర్ రూరల్,అక్టోబర్ 11 ( మెతుకు సీమ న్యూస్) : సిద్ధిపేట జిల్లా జగదేవపూర్ మండల్ పరిధిలోని బిజీ వెంకటాపూర్ గ్రామంలో ఆడపడుచులు అంగరంగ వైభవంగా బతుకమ్మ ఆటపాటలతో వేడుకల్లో మహిళలు ఉత్సాహంగా పాల్గొన్నారు. తెలంగాణలో బతుకమ్మ పండుగ రాగానే పల్లెలు పట్నాలు ఉయ్యాల పాటలతో మారుమోగుతున్నాయి తెలంగాణ ఆడపడుచులకు ఆటపాటలతో అంగరంగ వైభవంగా జరుపుకుంటారు తీరక్క పువ్వులతోనే సాకే వేడుక తొమ్మిది రోజుల పాటు నిర్వహించారు పెత్తర అమావాస్య రోజున ఎంగిలిపూవుల బతుకమ్మతో ప్రారంభమై నేడు సద్దుల బతుకమ్మ వేడుకతో ముగియనున్నది తెలంగాణ సాంస్కృతికి చిహ్నమే బతుకమ్మ పండుగ రంగురంగుల పూలతో ప్రతి గ్రామంలో శోభాయమానంగా మారిపోతుంది ప్రపంచంలో పూలను పూజించే అరుదైన పండుగ ఇది జీవితమంతా సంతోషంగా సాగిపోవాలని బతుకమ్మ పండుగ గంగమ్మ ఒడిలో కలువంగా ఆడబిడ్డల ఆనంద దీపా మై కనువిందు చేసే ఈ బతుకమ్మ పండుగ.

---

# మండల వ్యాప్తంగా ఘనంగా బతుకమ్మ సంబరాలు




రాయికోడ్,అక్టోబర్ 11 ( మెతుకు సీమ న్యూస్) : సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండల పరిధిలోని పలు గ్రామాలలో బతుకమ్మ పండుగ చివరి రోజైన సద్దుల బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ప్రతి గ్రామంలోనీ గ్రామ నడిబొడ్డున చావిడి వద్దకు బతుకమ్మలను తీసుకొచ్చి అన్ని ఒక దగ్గరకు చేర్చి ఆడబిడ్డలు అందరు తీరొక్క పూలతో తీరొక్క రంగులతో వాటిని అలంకరించి డీజే పాటలతో వాటి చుట్టు ఆడి, పాడారు ఈ కార్యక్రమంలో ప్రజలు, యువకులు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

## సరళీకృత చెల్లింపు పథకం (ఎల్ ఆర్ ఎస్) ద్వారా భూములు క్రమబద్ధీకరణకు వచ్చిన దరఖాస్తు లను పూర్తి చేయాలి




సంగారెడ్డి బ్యూరో,అక్టోబర్ 11 ( మెతుకు సీమ న్యూస్) : సరళీకృత చెల్లింపు పథకం (ఎల్ ఆర్ ఎస్) ద్వారా భూములు క్రమబద్ధీకరణపై చేపట్టాల్సిన విధి విధానాలను మున్సిపల్ పరిధిలోని మున్సిపల్ అధికారులు, రెవిన్యూ అధికారులు, టౌన్ ప్లానింగ్ అధికారులతో కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో గురువారం సమీక్ష నిర్వహించారు. సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ రెవిన్యూ, ఇరిగేషన్,టౌన్ ప్లానింగ్, శాఖ ల సమన్వయము తో ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తు లను పరిశీలించి త్వరగా పూర్తి చేయాలనీ ఆదేశించారు.జిల్లాలోని మున్సిపల్ పరిధిలోని అక్రమ లేఅవుట్ల క్రమబద్ధీకరణ పారిదర్శకంగా చేపట్టాలన్నారు. జిల్లాలో 8 మున్సిపాలిటీల పరిధిలో క్రమబద్ధీకరణకు వచ్చిన దరఖాస్తులను శాఖ ల సమన్వయము తో పరిశీలించాలని అధికారులకు ఆదేశించారు. క్రమబద్ధీకరణ క్రమంలో తప్పనిసరిగా క్షేత్రస్థాయిలో పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని తెలిపారు.మున్సిపల్ కమీషనర్ లు టౌన్ ప్లానింగ్ అధికారులు, రెవిన్యూ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## దేవి నవరాత్రుల సందర్బంగా అన్నదానం



రాయికోడ్,అక్టోబర్ 11 ( మెతుకు సీమ న్యూస్) : సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండల పరిధిలోని ఔరంగ నగర్ గ్రామంలో చత్రపతి శివాజీ యూత్ ఆధ్వర్యంలో దుర్గం మాత దేవీ నవరాత్రుల ఉత్సవాలు ఘనంగా జరుపుతున్నారు 8 వ రోజు అమ్మవారు భక్తులకు శ్రీ వన దుర్గాదేవి రూపంలో దర్శనం ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ మార్కెట్ కమిటీ చైర్మన్ సుధాకర్ రెడ్డి పార్టీ అధ్యక్షులు నర్సింలు యూత్ పార్టీ అధ్యక్షులు ప్రభాకర్ వివిధ గ్రామాల సర్పంచ్లు ఎంపీటీసీలు యూత్ సభ్యులు ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి.అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. పిల్లలు పెద్దలు మహిళలు పెద్ద ఎత్తున తరలి వచ్చి పూజలు నిర్వహించి భక్తులకు అన్నదానం తీర్థ,ప్రసాదాలు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో బీ ఆర్ఎస్ మండల పార్టీ ఉపాధ్యక్షులు మల్లేష్ కురుమ,మండల కాంగ్రెస్ యూత్ ప్రెసిడెంట్ ప్రభాకర్,జిల్లా కాంగ్రెస్ యువ నాయకులు విదర్శన్ రెడ్డి,రఫిక్,రాజు కుర్మ ,స్థానిక మాజీ సర్పంచ్ నాగర్జున గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## అందోల్ మండలం మాల మహానాడు అధ్యక్షునిగా కరుణాకర్



జోగిపేట్,అక్టోబర్ 11 ( మెతుకు సీమ న్యూస్) : ఆందోల్ మండల మాల మహానాడు అధ్యక్షునిగా కర్ణాకర్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. బుధవారం ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో మాలల ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. జిల్లా అధ్యక్షుడు మల్లేశం ఆదేశాల మేరకు సందర్భంగా ఆందోల్ మండల అధ్యక్షునిగా కరుణాకర్,ను ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శిగా బేగరి దాసయ్య, ప్రచార కార్యదర్శి దాసరి దుర్గయ్య, తదితరులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సందర్భంగా కరుణాకర్ మాట్లాడుతూ మాలల హక్కుల కోసం, వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి ఆధ్వర్యంలో ఉద్యమాలు చేయడం జరుగుతుందని, ప్రతి గ్రామంలో మాల మహానాడు సమర్ధంగా పనిచేసేలా చూస్తానని తెలిపారు.

## సింగూర్ లో ఘనంగా బతుకమ్మ సంబరాలు




పుల్కల్ ,అక్టోబర్ 11 ( మెతుకు సీమ న్యూస్) : ఆందోల్ నియోజకవర్గంలో ని పుల్కల్ తొమ్మిది రోజులపాటు నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా బతుకమ్మ సంబరాల ను గురువారం నాడు ఆయా గ్రామాల్లో తీరోక్క పూల తోటి మహిళలు భక్తి శ్రద్ధాలతో బతుకమ్మలను ముస్తాబు చేసి గ్రామాల నడిబొడ్డున అట్టి బతుకమ్మలను భాజా భజంత్రీలతో మహిళలు నూతన వస్త్రాలు ధరించి బతుకమ్మలను హనుమాన్ దేవాలయం దగ్గర పెట్టి పలు రకాల ఆటపాటలతో ఆటలు ఆడమే కాకుండా ఈ బతుకమ్మ పండుగను ఎందుకు జరుపుకుంటారో వారి పాటల ద్వారా ప్రజలకు అర్థమయ్యే రీతిలో ఆటలు ఆడమే కాకుండా కోలాటాలు వేస్తూ మహిళలు చిందులు వేశారు అట్టి బతుకమ్మలను చూసేందుకు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొనడంతో సింగూర్ లో కాకుండా వివిధ గ్రామాల్లో పండుగ వాతావరణం నెలకొంది సాయంత్రం 6 గంటల వరకు బతుకమ్మ విశిష్ట గురించి మహిళలు భారీ సంఖ్యలో హాజరై బతుకమ్మ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు అనంతరం ఊరి పొలిమేరలో ఉన్న చెరువులలో అట్టి బతుకమ్మలను నిమజ్జనం చేశారు. సింగూర్ గ్రామ మాజీ సర్పంచ్ ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. బతుకమ్మల నిమజ్జనం కోసం సింగూర్ గ్రామంలో ని ప్రాజెక్టు లో బతుకమ్మ కు గంగమ్మ ఒడికి చేర్చారు. మండలం లోని వివిధ గ్రామాల లోని చెరువులను గ్రామ కార్యదర్శులు మహిళలకు ఇలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని రకాల ఏర్పాట్లను చేయడమే కాకుండా అట్టి చెరువుల వద్ద విద్యుత్ దీపాలను సైతం ఏర్పాటు చేశారు దీంతో మహిళలు భక్తిశ్రద్ధలతో తమ బతుకమ్మలను నిమజ్జనం చేశారు చెరువుల వద్ద అన్ని రకాల ఏర్పాట్లు చేసినందుకు గ్రామ కార్యదర్శులకు ఆయా గ్రామాల మహిళలు వారికి ప్రత్యేక అభినందనలు తెలిపారు ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల మహిళలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## హత్నూర మండల వ్యాప్తంగా ఘనంగా సద్దుల బతుకమ్మ సంబరాలు



హత్నూర,అక్టోబర్ 11 ( మెతుకు సీమ న్యూస్) : సంగారెడ్డి జిల్లా హత్నూర మండల మండల వ్యాప్తంగా దౌల్తాబాద్ కాసాల హత్నూర మల్కాపూర్,దేవులపల్లి తదితర గ్రామాలలో ఘనంగా సద్దుల బతుకమ్మ సంబరాలు నిర్వహించారు. తెలంగాణ సాంస్కృతిక సాంప్రదాయాలకు నిలియంగా బతుకమ్మ పండుగను ఆడపడుచులందరూ నూతన వస్త్రాలు ధరించి తీరొక్క పువ్వులు పేర్చిన బతుకమ్మను ఒక చోట పెట్టి ఆటపాటలతో ఘనంగా సద్దుల బతుకమ్మ నిర్వహించారు.హత్నూర తహశీల్దార్ కార్యాలయం ఎదుట అధికారి ఫర్విన్ షేక్ ఆధ్వర్యంలో కార్యాలయ సిబ్బంది అంగనవాడి టీచర్స్ ఘనంగా నిర్వహించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ తెలంగాణ వ్యాప్తంగా పూలను ప్రకృతిని ప్రేమించే ఏకైక పండుగ సద్దుల బతుకమ్మని కొనియారు.ఈ కార్యక్రమంలో అధికారులు,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## నేరడిగుంటలో ఘనంగా సద్దుల బతుకమ్మ సంబరాలు



ఆందోల్,అక్టోబర్ 110 ( మెతుకు సీమ న్యూస్) : ఆందోల్ మండలం నేరడిగుంట గ్రామంలో గురువారం నాడు సద్దుల బతుకమ్మ పండుగ అంగరంగ వైభవంగా జరిగింది. తీరొక్క పూలతో గౌరమ్మను అలంకరించుకొని పూజలు చేసి గల్లీ గల్లీ నుండి డప్పు చప్పుళ్లతో డీజే చప్పుళ్లతో గ్రామ చావిడి వద్దకు చేరుకొని కోలాటాలు,బతుకమ్మ పాటలు పాడుతూ పండగను ఘనంగా జరుపుకున్నారు. పూలతో దేవుళ్లను పూజలు చేస్తాం కానీ పూలకు పూజలు చేసే గొప్ప సంస్కృతి మన తెలంగాణ ఆచారం ఇంత గొప్ప ఆచారాన్ని మహిళలు గొప్పగా జరుపుకుంటారు.కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ చందులత వీరమల్లప్ప,మాజీ ఉపసర్పంచ్ గున్నాల నాగప్ప, గ్రామ పెద్దలు మిద్దెల రాజిరెడ్డి,పత్తి వీరేశం,మైలుగుండ్ల మల్లప్ప, సంగమేశ్వర్,శ్రీదర్ రెడ్డి,సంగెం శంకరయ్య,అన్ని యువజన కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## బతుకమ్మ పర్వతరణ పరిష్కారంతోనే సిపిఐ ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు



సదాశివపేట,అక్టోబర్ 110 ( మెతుకు సీమ న్యూస్) : సద్దుల బతుకమ్మ పండుగను పుష్కరించుకొని సిపిఐ ఆధ్వర్యంలో నిన్న సదాశివపేటలో బతుకమ్మ సంబరాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మహిళలు ఆటపాటలతో కోలటలతో బతుకమ్మ పాటల పాడుతూ ఆడుతూ బ్రహ్మండంగా సంబరాలు జరుపుకున్నారు ఈ సందర్భంగా సిపిఐ పట్టణ కార్యదర్శి వినోద మాట్లాడుతూ ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరంలో సీపీఐ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది ఈ సంవత్సరం అంతా అందరికీ మంచి జరగాలని అందరూ సుఖశాంతులతో వర్ధిల్లాలని ఆయుష్షు ఆరోగ్య ఉండాలని మన పట్టణం మన జిల్లా మన ప్రాంతం మన రాష్ట్రం బాగుండాలని ఆశాభావం వ్యక్తం చేశారు ఇంకా ఈ కార్యక్రమంలో టీ బుజ్జమ్మ శ్యామమ్మ తస్లీమ్ జ్యోతి బి పాషా బేగం ఆ లక్ష్మి మంజులవాని బి కే యం నాయకులు సిపిఐ జిల్లా కార్ల సభ్యులు ఎండి షఫీ సాదిక్ అలి లింగం గౌస్ పాషా ముస్తఫా అక్షయ శివాని తదితరులు పాల్గొన్నారు.

## దుర్గామాతను దర్శించుకున్న మాజీ ఎంపీ బీబీ పాటిల్



జోగిపేట్,అక్టోబర్ 110 ( మెతుకు సీమ న్యూస్) : దసరా సంబరాల్లో దేవి శరన్నవరాత్రులు ఉత్సవాలు సందర్భంగా జోగిపేటలో దుర్గామాత పూజా కార్యక్రమాల్లో జహీరాబాద్ మాజీ ఎంపీ బిబి పాటిల్ పాల్గొన్నారు. దేశవ్యాప్తంగా బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా దుకాణదారుల వద్దకు వెళ్లి బిజెపి సభ్యత్వం కార్యక్రమం నిర్వహించారు. ఫోన్ యాప్ ద్వారా సభ్యత్వ నమోదు ఎలా చేయాలో కార్యకర్తలకు సూచించారు. సందర్భంగా మాట్లాడుతూ దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న ఏకైక నాయకుడు ప్రధాని మోడీ అని దేశం సస్యశ్యామలంగా ఉండాలంటే మోడీ నాయకత్వం దేశానికి శ్రీరామరక్ష అని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి అందోల్ ఇంచార్జ్, ప్రభాకర్ గౌడ్, నాయకులు జగదీశ్వర్, కౌన్సిలర్ ఉలువల వెంకటేశం, గాజుల అనిల్ కుమార్, గుండె గళ్ళ నర్సింలు, ప్రభాస్, కడాల రాములు, తదితరులు పాల్గొన్నారు.

## ఎంజిఎన్ఆర్ఇజిఎస్ కింద హరిదాస్పూర్ గ్రామంలో సిసి రోడ్డు పనులు ప్రారంభం




కొండాపూర్,అక్టోబర్ 110 ( మెతుకు సీమ న్యూస్) : ఎంజిఎన్ఆర్ ఈజీఎస్ కింద మాజీ సర్పంచ్ గౌడ్ చర్ల నర్సింలు ఆధ్వర్యంలో నాలుగు లక్షల రూపాయల నిధులతో గ్రామంలో అభివృద్ధి దయంగా సిసి రోడ్డు పనులు ప్రారంభించారు. ఈ పనులు హుజూర్ దశకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా గౌడ్ చర్ల నరసింహులు మాట్లాడుతూ హరిదాస్పూర్ గ్రామ అభివృద్ధి దేయంగా మరిన్ని నిధులు తీసుకొచ్చి గ్రామాన్ని అభివృద్ధి చేస్తానని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. అదేవిధంగా గ్రామంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తినా తాను ముందుండి నిర్మల జగ్గారెడ్డి గారిని కలిసి తన గ్రామానికి ప్రత్యేక నిధులు తీసుకొచ్చి గ్రామాన్ని అభివృద్ధి చేసుకుంటానని ఆయన మెతుకు సీమ పత్రికతో తెలిపారు.

Printed,Published and owned by baindla Srinivas,Madava nagar,Sangareddy-502001,Telangana State,
Phone No. 9032793832 Mail id:methukuseemanews@gmail.com